**శాంఘాయ్ సహకార సంస్థ (ఎస్‌సిఓ) సెక్రెటరీ జనరల్ భారత్ పర్యటన**

ఫిబ్రవరి 25, 2014

1. విదేశీ కార్యదర్శి శ్రీమతి సుజాత సింగ్ ఆహ్వానం మేరకు, శాంఘాయ్ సహకార సంస్థ (ఎస్‌సిఓ) సెక్రెటరీ జనరల్ ద్మిత్రి ఫెడెరోవిచ్ మెజెంత్సేవ్ 23-24 ఫిబ్రవరి 2014 లలో న్యూ ఢిల్లీ సందర్శించారు. బీజింగ్ లో వున్న ఎస్‌సిఓ సచివాలయము నుండి వచ్చిన నిపుణుల బృందానికి సెక్రెటరీ జనరల్ నేతృత్వం వహించారు.

2. 2005 నుండి ఆబ్సర్వర్ దేశాలకు అవకాశమున్న అన్నీ ఎస్‌సిఓ సమావేశములలో/కార్యక్రమములలో భారత్ చాలా వుత్సాహముగా పాల్గొంటూ వుంది. భారత్ మరియు ఎస్‌సిఓ ల మధ్య సంస్థాగత బంధాలను ప్రస్తుత ఎస్‌జి పర్యటన మరింత బలపరిచింది. ఈ పర్యటన లో, సెక్రెటరీ జనరల్ విదేశీ కార్యదర్శి తో ఎస్‌సిఓ తో భారత్ యొక్క ప్రస్తుత మరియు భవిష్య సాంగత్యము పై సమగ్ర చర్చలు జరిపారు. ఎస్‌సిఓ లో ఇంకా వుత్సాహపూరితమైన , గట్టి, విశాలమైన మరియు పెద్ద పాత్ర పోషించటానికి భారత్ తన సుముఖత ను పునరుద్ఘాటించింది. చర్చల్లో, అఫ్ఘానిస్తాన్ లో జరుగుతున్న పరిణామాల నేపథ్యములో, ఈ ప్రాంతములో కౌంటర్-టెర్రరిజం ను మరియు నార్కో-ట్రాఫికింగ్ ను ఎదుర్కోవటం వంటి సాధారణ మరియు అవసరమైన ప్రస్తుత ప్రాంతీయ విషయాల పై కూడా చర్చ జరిగింది.

3. సంప్రదింపుల తరువాత హెచ్ఈ మెజెంత్సేవ్ విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ ను కలిశారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ (ఐడిఎస్ఏ) లో జరిగిన ముఖాముఖీలో శ్రీ మెజెంత్సేవ్, విద్యావేత్తలు మరియు మేధావి వర్గాలు అభిప్రాయాలు వెల్లడించుకున్నారు.

న్యూ ఢిల్లీ

ఫిబ్రవరి 25, 2014